6.3.3 Final (Scaned)

M.P.Madhukar
ICS (Incharge )

**Indian Council of Social Science Research**
(Ministry of Human Resource Development)
Post Box No. 10528, Aruna Asaf Ali Marg
New Delhi – 110067
EPABX: 26741849-51 Fax: 91-11-26741836
E-mail: info@icssr.org Website: www.icssr.org

Dated 14.3. 2016

F. No. C20/356 /NIS/2015-16

The Principal
University College of Eduction
Adikavi Nannaya Univesity
Rajahmundry, East Godavari Dist.
Andhra Pradesh

## SANCTION ORDER

**Subject: 'Quality Education Through Two Years B.Ed. New Curriculum.'.**

Dear Sir,

Sanction of the Council is hereby accorded to the payment of an amount of Rs.1,00,000/- (Rupees One Lakh Only) to meet the expenditure on the above mentioned Seminar/Conference organised by Prof. M. Gopala Krishna, University College of Education, Adikavi Nannaya University, Rajahmundry during 8-9, April 2016.
The sanctioned amount will be released in two instalments as follows:

| | | |
|---|---|---|
| First installment: | Rs. | 90,000/- |
| Second installment: | R s. | 10,000/- |
| Total | Rs | 1, 00,000/- |

The first installment of Rs ,90,000/- will be released on receipt of an advance receipt I (copy enclosed) duly signed and stamped by the competent authority of the Institution/University.
The second instalment of Rs.10,000/- will be released on receipt of the following documents that may please be submitted at the earliest after holding seminar.

I. Two complete sets of papers ( hard bound copy) of the Seminar/Conference that should necessarily constitute of the following :

1. The list of the actual participants of the seminar.
2. The exact titles & presenters of each of the session.
3. paragraphs write-up on seminar topic.
4. Proceedings of Seminar.
5. A note on the contribution of the seminar to the existing body of research
6. The plan for publication.

II. The audited head-wise statement of accounts and utilization certificate in GFR (from 19 A) (copy enclosed) for the entire expenditure incurred from the sanctioned amount. Both these needs to be duly certified by a Chartered Accountant/Finance Officer of the concerned central university.

The above documents are mandatory requirement to settle the account and enable us to release the final installment.

The other conditions are :

A. The financial assistance should be utilized for the purpose for which it has been sanctioned only within the stipulated period.

B No part of the assistance is to be utilized for publication of the proceedings of the seminar. The amount sanctioned herein is to be utilized on the proposed conference.

C Any amount of the assistance remaining unspent during the current financial year shall be refunded to the ICSSR immediately after completion of the seminar/conference. If not the organization will be required to refund the amount of the grant with interest thereon @ 10% per annum from the date of the issue of cheque.

The expenditure will be debited to the budget head "NIS (National Seminars).

Yours sincerely,
M.P. Madhukar
For Member-Secretary

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

Encl; As above

**Copy to: Prof. M. Gopala Krishna**
**University College of Education**
**Adikavi Nannaya University**
**Rajahmundry**, East Godavari Dist.
Andhra Pradesh

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

R5052

(3)

**INDIAN COUNCIL OF SOCIAL SCIENCE RESEARCH**

POST BOX NO 10528
ARUNA ASAF ALI MARG
NEW DELHI – 110 067
FAX # 26741836

M.P. Madhukar
Assistant Director (ICS )

F. No. C20/356/NIS 2015-16

Dated 23.1. 2017

Principal UCEd & Accounts.

The Registrar
University College of Education
Adikavi Nannya University
Rajahmundry

**Subject : Seminar on 'Quality Education Throgh two Years B.Ed. New Curriculum '**

In continuation to the Council's letter even number dated 14.3.2016 on the above subject, I am directed to convey the sanction of the ICSSR for the payment of Rs. 10,000/- as the second and final installment or the National seminar mentioned above.

This brings to the total amount released so far to Rs 1,00,000/- against the total sanctioned grant of Rs.1,00.000/- . The grant of Rs.10,000/- shall be released on receiving of advance receipt (copy enclosed).

The expenditure on this account is debatable to the Budget Head-National seminar (ICS)

(M.P. Madhukar)
For Member Secretary

Copy to : Prof. M. Gopala Krishna
University College of Education
Adikavi Nannya University
Rajahmundry,East Godavari Dist
Andhra Pradesh 533 296

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India



ICSSR

ICSSR SPONSORED Two - Day NATIONAL SEMINAR

# ADIKAVI NANNAYA UNIVERSITY

**UNIVERSITY COLLEGE OF EDUCATION**

**RAJAH RAJAH NARENDRA NAGAR, RAJAMAHENDRAVARAM**

**E.G. DIST., A.P. 533 296**

## CERTIFICATE

This is to certify that Prof/Dr/~~Mr/Ms~~ G. Elisha Babu

of Asst. Professor, U.C.Ed., ANUR. has attended the ICSSR SPONSORED Two - Day NATIONAL SEMINAR ***On Quality Education Through Two-Year B.Ed New Curriculum*** held on June 28th & 29th, 2016 organised by University College of Education, Adikavi Nannaya University, Rajamahendravaram. He/She has Chaired Session / Presented Paper / Participated in the Seminar.

Title of the Paper Quality in Teacher Education Programme

**Mr. M. Gopala Krishna**
Convener, Assistant Professor,
University College of Education

**Dr. K. Subba Rao**
Chairman, Principal
University College of Education

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

32

(5)

**Indian Council of Social Science Research**
(Ministry of Human Resource Development)
JNU Institutional Area, Aruna Asaf Ali Marg
New Delhi - 110067
Website: www.icssr.org

**M.P Madhukar**
**Assistant Director (ICS)**

Ref. NO.C2/18/NS/2017-18 Dated: 16.1.2018

The Registrar
Adivkavi Nannaya University
RajamahendravaramE.G. Dist
Andhra Pradesh-533296

Sir,

Please find enclosed herewith a cheque bearing No.745609 dated 29.12.2017 for Rs.72,000/-(Rupees seventy two thousand only) drawn on Canara Bank, ICSSR Branch, New Delhi towards the payment of 1st instalment of the grant sanctioned for an National Seminar on "Quality Education for Human Excellence" during 15-16 December,2017

With regards.

Yours faithfully
(M.P Madhukar)

Copy to:

Dr. Kondru Subba Rao
Principal
University Collee of Education
Adivkavi Nannaya University
RajamahendravaramE.G. Dist
Andhra Pradesh-533296

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

# ADIKAVI NANNAYA UNIVERSITY

Rajah Rajah Narendra Nagar, Rajamahendravaram - 533296, A.P

## UNIVERSITY COLLEGE OF EDUCATION

## TWO - DAY NATIONAL CONFERENCE

ON

# QUALITY EDUCATION FOR HUMAN EXCELLEN

**15th - 16th Dec, 2017**

## CERTIFICATE OF APPRECIATION

*This is to Certify that* Dr. M. Gopal Krishna, Asst. professor, UC. Ed

*of* ANUR

*Chaired / Co- Chaired a Techinical Session entitled* "Quality Education for Human Excellence"

*Two-Day National Conference on " Quality Education for Human Excellen*

*held on 15th - 16th Dec, 2017.*

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

**Dr. Kondru Subba Rao**

(1)

A Workshop on "Cognitive Behavior therapy and Social Skills training" was conducted by Department of Psychology on 8.1.2018




Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

6.5.2.

# ADIKAVI NANNAYA UNIVERSITY
# INTERNAL QUALITY ASSURANCE CELL
# RAJAMAHENDRAVARAM

## Invitation

***Online Workshop on***

## Approaches & Strategies for Enhancement of *Gross Enrollment Ratio* in Higher Education in Andhra Pradesh

President

**Prof. K. S. Ramesh**
Coordinator, IQAC
Adikavi Nannaya University

Chief Guest

**Prof. T.V. Kattamani**
Honorable Vice-Chancellor
Central Tribal University of Andhra Pradesh

Distinguished Guest

**Prof. M. Jagannadha Rao**
Honorable Vice-Chancellor
Adikavi Nannaya University

Guests of Honor

**Prof. T Lakshmamma**
Vice-Chairperson
Andhra Pradesh State Council of Higher Education

**Sri Ramu Surya Rao**
Member of Legislative Council, Andhra Pradesh

**Prof. Ganga Rao Battu**
Registrar, Adikavi Nannaya University

**Dr. S. Sathi Raju**
Principal, Little Rose Degree College
Draksharamam, E.G.Dt

***Date:19.12.2020*** ***Time: 10.00AM***

Link: meet.google.com/ubh-fjgi-hig

T. [signature]
Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

***Program overleaf***

*Online Workshop on*

## Approaches & Strategies for Enhancement of GROSS Enrollment Ratio in Higher Education in Andhra Pradesh

Program Schedule

| | |
|---|---|
| **TECHNICAL SESSION - I** | |
| **President's Opening remarks** | |
| 10.00 AM – 10.15 AM | **Prof K.S.Ramesh**, Coordinator, IQAC<br>Adikavi Nannaya University |
| **Inaugural Address by the Chief Guest** | |
| 10.15 AM – 10.45 AM | **Prof T.V. Kattamani**<br>Honorable Vice-Chancellor<br>Central tribal University of Andhra Pradesh |
| **Lectures by** | |
| 10.45 AM – 01.00 PM | **Prof. M. Jagannadha Rao**<br>Honorable Vice-Chancellor<br>Adikavi Nannaya University |
| | **Prof T Lakshmamma**<br>Vice-Chairperson<br>Andhra Pradesh State Council of Higher Education |
| | **Sri Ramu Surya Rao**<br>Member of Legislative Council, Andhra Pradesh |
| | **Prof. Ganga Rao Battu**<br>Registrar<br>Adikavi Nannaya University |
| | **Dr. S. Sathi Raju**<br>Principal, Little Rose Degree College<br>Draksharamam, E.G.Dt |
| | **Vote of Thanks by**<br>**Dr. K.V. Swamy**<br>Executive Coordinator, IQAC<br>Adikavi Nannaya University |
| **TECHNICAL SESSION - II** | |
| 03.00 PM – 04.00 PM | Opinions by University Officials/Principals<br>Venue: Executive Council Hall, Adikavi Nannaya University<br>All the principals, Deans and Directors are requested to participate in this session without fail. |

P. [signature]

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

**ADIKAVI NANNAYA UNIVERSITY**

**IQAC ON-LINE WORKSHOP**

**ON**

**APPROACHES & STRATEGIES FOR ENHANCEMENT OF GER IN HIGHER EDUCATION IN ANDHRA PRADESH STATE**

**Date: 19-12-2020**

**Opinions by Speakers during workshop on topic:**

1) Prof TV Kattamani:

- Short term technical courses for electrical works, plumbing may be offered by University as suggested by Prof TV Kattamani
- Inclusion of Artisan works (Veena making, for example) should be included in text books and be considered by University
- Importance to national languages including Hindi to be given high priority
- Learning new skillsfor student community to excel in career and personal life
- Mother tongue and its importance in increasing quality in primary education
- Encouragement to Artisans in different ways mainly by encouraging their products by purchasing
- Awareness for children on our own practices including i.especiality of our village, expertise of local people, resources and also providing them knowledge on drinking water facilities and other basic amentities etc.
- People should utilize Govt. rebates such as 50% rebate given by PM
  Also stressed that registration at primary education should increase (at present it is < 30 % approx.). This is one cause of causes of low GER in HEI

2) Prof. M. Jagannadha Rao

- Stressed on increasing % GER at present (33% State avg against 26.3% national avg)
- Emphasized on Quality in education for students to join in University
- Stressed on quality in teaching & quality faculty
- Fee structure should be affordable by students especially poor
- Flexibility in education is important (part time studies to be encouraged)
- Emphasized on recruitment of teachers from other states as also may be the case in NEP and national educational service

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

3) Prof. T Lakshmamma:

- Stressed on GER (i.e. including total enrolled of age group/total population) and other Statistics etc.
- Stressed on timely updating of facts and figures of University to APSCHE
- Stressed on registration of HEIs& Affiliating colleges in AISHE
- Certificate courses on gardening, agriculture and cottage should be taken up by HEI
- Skill enhancement courses and skill development courses should be introduced by HEI
- Present needs of education to be addressed such as online and MOOCs and distance learning
- Approaches for enhancing include revamping of curriculum, flexible optional courses, credit transfers, stop gap admissions, ODL and earn while learning etc.
- People involved in indigenous profession should be given opportunity to join courses
- Stressed on good remuneration to people who completed courses
- Note: Recently APSCHE is conducting rapid house-hold survey on education details and it is also establishing a separate state portal for HEI

4) Sri Ramu Surya Rao:

- Stressed on job assurance to Student after completing studies
- Emphasized on facilities to students in University for enhancing GER
- Quality teachers and good faculty
- Students should develop basic skill set to excel in career

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

1

# PROGRAMME ON QUALITY EDUCATION, EMPOWERMENT THROUGH LIFE SKILLS


## ON 18.07.2018

2

# ORIENTATION PROGRAMME ON QUALITY ENHANCEMENT FOR TEACHERS & STUDENTS BY CHAGANTI KOTESWARA RAO

# ON 06.09.2018

ఈనాడు EAST GODAVARI Dt.07.09.2018





చాగంటికి జ్ఞాపికను అందజేస్తున్న ఉపకులపతి తదితరులు

## కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### 'నన్నయ'లో చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం

రాజానగరం, న్యూస్‌టుడే: కాలాన్ని ఎవరు సద్వినియోగం చేసుకుంటారో వారు ఉన్నత స్థితి పొందుతారని, విద్య గొప్ప సంస్కృతినిస్తుందని, విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజహితానికి విద్యార్థులు పాటుపడాలని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా గురువారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్య - గురుశిష్యుల బంధం అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి ఆయన ఉపన్యసించారు. విద్య ద్వారా సంస్కారాన్ని అలవరచుకోవాలన్నారు. ఆధునిక సమాజంలో మనిషి యాంత్రిక జీవనానికి అలవాటుపడి శాంతికి దూరమయ్యాడన్నారు. మానవ జీవనానికి శాంతి చేకూరాలంటే విలాస విద్యపై(ఇష్టమైన ప్రవృత్తి) దృష్టి సారించాలన్నారు. కృష్ణుడి రథసారథ్యం, అబ్దుల్ కలాం వీణ వాయించడం, తాను ప్రవచనాలు చెప్పడం విలాస విద్య కిందకు వస్తాయన్నారు. తాను వృత్తి రీత్యా ఎఫ్‌సీఐలో విధులు నిర్వర్తించేవాడినన్నారు. ప్రవృత్తి ప్రవచనాలు చెప్పడమన్నారు. మన హితం కోసం ఆలోచించేవారు తల్లి, తండ్రి, గురువులేనన్నారు. రామాయణ, మహాభారత ఇతిహాసాల్లో గురుశిష్యుల పాత్రలను సవివంగా తెలిపారు. డా.సర్వేపల్లి చెప్పినట్టు గురువును కుటుంబ సభ్యుడిగా భావించి గౌరవభావాన్ని కలిగి ఉండాలన్నారు. మహాత్ముల గురించి తెలుసుకుని స్ఫూర్తిపొందాలన్నారు. భారతం చదువుకున్న వారికి జీవితం బాగా అర్థమవుతందన్నారు. అనంతరం వీసీ ఆచార్య ముత్యాలునాయుడు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువుకు ఉన్న స్థానం చాలా గొప్పదన్నారు. నేటి ఆధునిక సామాజంలో విద్యావిధానాన్ని, విద్యార్థులు అనుసరించాల్సిన మార్గాలను విపులంగా వివరించిన చాగంటికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆచార్య ముత్యాలునాయుడు, రమాదేవి దంపతులు చాగంటి కోటేశ్వరరావుకు జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.టి.అశోక్, డిప్యూటీ రిజిస్ట్రార్ లింగారెడ్డి, ప్రిన్సిపల్స్ డా.టి.హైమవతి, డా.వి.పెర్సిస్, డా.కె.సుబ్బారావు, డీన్స్ డా.పి.సురేష్‌వర్మ, డా.ఎ.మట్టారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా.డి.జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు

ఆంధ్రజ్యోతి EAST GODAVARI Dt.07.09.2018

భారతీయ విద్యా విధానంలో

## విలాస విద్య అంతర్భాగం

### ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు



దివాన్‌చెరువు, సెప్టెంబరు 6: భారతీయ విద్యా విధానంలో విలాస విద్య అంతర్భాగంగా ఉందని, విలాస విద్య ద్వారా మంచి జీవన విధానం అలవాటు అవుతుందని, అదే జీవితంలో గుర్తింపు నిస్తుందని ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో గురువారం గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా చాగంటి హాజరై గురు-శిష్యుల బంధం అనే అంశంపై ఉపన్యసించారు. కృష్ణుడు రథసారధ్యం, అబ్దుల్ కలామ్ వీణ వాయించడం, తాను ప్రవచనాలు చెప్పడం విలాస విద్యలేనన్నారు. తనకు తొలుత ఒక ఉద్యోగిగా గుర్తింపు ఉన్నా చాగంటి కోటేశ్వరరావు అనే తన గుర్తింపునకు కూడా ప్రవచనాలు అనే తన విలాస విద్యే కారణమన్నారు. ఎంత గొప్ప స్థితికి చేరుకున్నా దేశభక్తిని మరచిపోకూడదని చెప్పారు. జీవితంలో దేశానికి పెద్దపీట వేయాలన్నారు. మహనీయుల జీవితాల పరిశీలన చేస్తే ఆణిముత్యాలు వంటి ఎన్నో అంశాలు మీకు ఉపయోగపడతాయని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. ధనం, యవ్వనాలను కాలం తినేస్తుందని ఒక్క విజ్ఞానం మాత్రమే శాశ్వతంగా మిగులుతుందని చెప్పారు. విద్య అంతర్లీనమైన ధనమని, విద్యతో పాటు వివేకాన్ని పెంచుకోవాలని కోరారు. మన హితం కోసం ఆలోచించే వారు తల్లిదండ్రులు, గురువులేనన్నారు. రామాయణ, భారత ఇతిహాసాల్లో గురు శిష్యులు పాత్రను వివరించారు. కాలాన్ని సద్వినియోగం చేసుకున్న వారే గొప్పవారవుతారన్నారు. గొప్ప వారు అయినప్పుడు విమర్శలు ఎదురైనా భావోద్వేగానికి గురి కాకూడదన్నారు. చక్కని సందేశాన్ని అందించారని కోటేశ్వరరావును వీసీ ముత్యాలనాయుడు దుశ్శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఆచార్య ముర్రు రమాదేవి, కోటేశ్వరరావు సతీమణి సుబ్రహ్మణేశ్వరి, నన్నయ రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ టి.హైమావతి, డాక్టర్ వి.పెర్సిస్, డాక్టర్ కె.సుబ్బారావు, డీన్స్ డాక్టర్ పి.సురేష్‌వర్మ, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ డి.జ్యోతిర్మయి, విశ్వ విద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

ఆంధ్రప్రభ EAST GODAVARI Dt.07.09.2018

# విద్యతో పాటు వివేకాన్ని పెంచుకోవాలి : చాగంటి



**రాజానగరం, ప్రభన్యూస్ :** ధనం, జనం, యవ్వనాలను కాలం తినేస్తుందని ఒక్క విజ్ఞానం మాత్రమే శాశ్వతంగా మిగులుతుందని విద్య బయటకు కనపడని ధనమని, విద్యతో పాటు వివేకాన్ని పెంచుకోవాలని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఆదికవి ననన్నయ విశ్వవిద్యాలయంలో గురువారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు హాజరై "విద్యగ్గురుశిష్యుల" బంధం అనే అంశాలపై ఉపన్యాసాన్ని అందజేసారు. మన హితం కోసం ఆలోచించే వారు తల్లి, తండ్రి, గురువులేనని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పినట్లు గురువును కుటుంబ సభ్యునిగా భావించి గౌరవభావన్ని కలిగి ఉండాలని చెప్పారు. రామాయణ, భారత ఇతిహాసాలలో గురుశిష్యుల పాత్రలను గూర్చి వివరించారు. శిలను శిల్పంగా చెక్కేవాడు గురువు. ఆ శిల్పం దేవుడుగా మార్చాలన్నా గురువే మార్చాగలడని పెరొన్నారు. చదువు సమాజం ప్రయోజనానికి పనికి రావాలి తప్పా స్వర్ధంకోసం ఉపయోగించుకోకుడదు. చదువుతోపాటు సంస్కారం కూడా ఉండాలని అది సమాజ హితానికి ఉపయోగించాలని చెప్పారు. ఆధునిక సమాజంలో మనిషి యాంత్రిక జీవనానికి అలవాటు పడిన తరువాత శాంతికి దూరమయ్యాడని అన్నారు. మానవ జీవనానికి శాంతి చేకూడాలంటే వినోదంపై ధృష్టి సారించాలని చెప్పారు. వినోదం అంటే బాహ్యా ప్రపంచంలో ఉన్న అర్ధం కాదని వినోదం అంటే విలాసవిద్య(హాబి) అని తెలియజేసారు. కృష్ణుడు రధశారధ్యం, అబ్దుల్ కలామ్ వీణ వాయించడం, తానుప్రవచనాలు చెప్పడం విలాసవిద్యలేనని అన్నారు. విలాసవిద్య ద్వారా మంచి జీవనవిధానం అలవాటు అవుతుందని అదే జీవితంలో గుర్తింపు నిస్తుందని చెప్పారు. కాలాన్ని ఎవరు సద్వినియోగం చేసుకుంటారో వారే గొప్పవారు అవుతారని తెలిపారు. పిల్లలంతా పుస్తకాలను ఎక్కువచదవండి. మహా పురుషుల జీవిత చరిత్రలు చదివి వారిని ఆదర్శవంతులుగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువుకు ఉన్న స్థానం చాలా గొప్పదని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో విద్య విధానాన్ని, విద్యార్థులు అనుసరించాల్సిన మార్గాలను విపులంగా వివరించిన బ్రహ్మ శ్రీ చాగంటి కోటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. చివరిగా వీసీ దంపతులు, విశ్వవిద్యాలయ అధికారులు నన్నయ జ్ఞాపికను కోటేశ్వరరావుకు అందజేసి సాలువాతో సన్మానించి సత్కరించారు.ఈకార్యక్రమంలో చాగంటి కోటేశ్వరరావు సతీమణి సుబ్రమణ్యేశ్వరి,విశ్వవిద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వార్త Dt.07.09.2018

# తప్పులను సరిదిద్దుకున్నప్పుడు జీవితం ఆనందం

రాజానగరం సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

చేస్తున్న తప్పులను సరిదిద్దుకుని అవి ఎప్పదు చేయకుండా ఉంటే జీవితం ఆనందంగా ఉంటుందని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరావు అన్నారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ భవణంలో చాగంటి కోటేశ్వరావు గురుశిష్యుల బంధాన్ని ఉద్దేసించి సుదీర్ఘ ప్రసంగం చేసి విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. దీనిలో ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఒక విలాస విద్యలైన సంగీతం, నృత్యం తదితర వాటిపై ఆశక్తి పెంచుకోవానలి అన్నారు. దీనివలన రోజు చేస్తున్న పని ఒత్తిడి తగ్గుతుందన్నారు. జీవితంలో ప్రతీ ఒక్కరూ కష్టపడితే విజయం సాధిస్తారన్నారు. విజయాలు సాధించాలంటే ప్రముఖులు రాసిన పుస్తకాలు వారి జీవిత చరిత్ర చదవాలని సూసించారు. దీనికి ఉదాహరణలుగా విద్యార్థులకు మాజీ రాష్టపతి స్వర్గీయ అబ్దుల్ కలాం, గంఠశాల వెంటేశ్వరావు, ఎంఎస్ సుబ్బలక్ష్మి తదితర పలువరు ప్రముఖుల జీవిత చరిత్రలు వివరించారు. అనంతరం బ్రహ్మశ్రీ చాగంటిని ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనూర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




ఆనూర్‌లో ప్రసంగిస్తున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరావు

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P. India

సాక్షి
Dt.07.09.2018

# పుస్తక పఠనంతో విజ్ఞానమే కాదు సంస్కారమూ పొందవచ్చు




చాగంటి కోటేశ్వర్రరావును సత్కరించి, జ్ఞాపికను అందజేస్తున్న వీసీ ముత్యాలు నాయుడు.
(అంతరచిత్రం) నన్నయ యూనివర్సిటీలో ప్రవచనం చేస్తున్న చాగంటి కోటేశ్వరరావు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): మనదేశం ఎందరో మహనీయులకు పుట్టినిల్లు అని, అటువంటి వారికి సంబంధించిన పుస్తకాలను చదివితే విజ్ఞానమే కాదు సంస్కారాన్ని కూడా పొందవచ్చని ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. మహనీయుల జీవితాలు వడ్డించిన విస్తర్లు కావన్నారు. అటువంటి వారికి సంబంధించిన పుస్తకాలు చదివితే వారితో మాట్లాడుతున్నట్టుగానే ఉంటుందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని ఎన్టీఆర్ కన్వెన్షన్ హాలులో 'గురుశిష్యుల సంబంధం' పై గురువారం ఆయన ప్రవచనం చేశారు. భారతం చదివిన వాడికి జీవితం బాగా అర్థమవుతుందన్నారు. మనిషికి జీవితంలో శాంతి అవసరమని, లేకుంటే జీవితమే యాంత్రికమైపోతుందన్నారు. ధనం, జవం, యవ్వనాలను కాలం తినేస్తుందిగాని ఒక్క విజ్ఞానం మాత్రమే శాశ్వతంగా మిగిలిపోతుందన్నారు.

## తల్లిదండ్రుల తరువాత గురువే

మన అభ్యున్నతి గురించి ఆలోచించే వారిలో తల్లిదండ్రుల తరువాత గురువులేని బ్రహ్మశ్రీ చాగంటి పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి భారతదేశ రాష్ట్రపతిగా ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్టుగా గురువును కుటుంబ సభ్యునిగా భావించి గౌరవించాలన్నారు. ఉపకులపతి ఆచార్య ఎం. ముత్యాలునాయుడు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువుకు ఒక సమున్నత స్థానం ఉందన్నారు. నేటి ఆధునిక సమాజంలో విద్యా విధానాన్ని, విద్యార్థులు అనసరించవలసిన మార్గాలను విపులంగా వివరించి, గురువు - సమాజం పట్ల యువతను చైతన్యపరిచే విధంగా ప్రవచనం చేసిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఆంధ్రభూమి
Dt.07.09.2018



తూర్పు గోదావరి

# విద్యతోపాటు వివేకాన్ని పెంచుకోవాలి

చాగంటి కోటేశ్వరరావు



చాగంటిని సన్మానిస్తున్న వైస్-ఛాన్సలర్ ముత్యాలనాయుడు

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 6: ధనం, జనం, యవ్వనాలను కాలం తినేస్తుందని ఒక్క విజ్ఞానం మాత్రమే శాశ్వతంగా మిగులుతుందని, విద్య బయటకు కనబడని ధనమని విద్యతో పాటు వివేకాన్ని పెంచుకోవాలని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గురువారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు హాజరూ విద్య గురుశిష్యుల బంధం అనే అంశంపై ఉపన్యాసం చేశారు. మన హితం కో సం ఆలోచించే వారు తల్లి, తండ్రి, గురువులేనని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పినట్టు గురువును కుటుంబ సభ్యునిగా భావించి గౌరవ భావాన్ని కలిగి ఉండాలన్నారు. రామాయణ, భారత ఇతిహాసాలలో గురుశిష్యుల పాత్రలపై వివరించారు. శిలను శిల్పంగా చెక్కినవాడు గురువని, ఆ శిల్పాన్ని దేవుడుగా మార్చాలన్నా గురువే మార్చగలడన్నారు. చదువు సమాజం ప్రయోజనానికి పనికి రావాలి తప్ప స్వార్థం కోసం ఉపయెూగించుకోకూడదన్నారు. చదువుతోపాటు సంస్కారం కూడా ఉండాలని, అది సమాజ హితానికి ఉపయోగించాలన్నారు. సృష్టిలో ప్రతీ జీవీ ఆహారం కోసమే ఇతర జీవులకు హాని చేస్తాయి కానీ మనిషి మాత్రమే సమాజంలోని అన్ని జీవుల స్వభావాన్ని తన వశం చేసుకునే ప్రయత్నంలో వాటికి హాని తలపెడతాడని అన్నారు. ఆధునిక సమాజంలో మనిషి యాంత్రిక జీవనానికి అలవాటు పడిన తర్వాత శాంతికి దూరమయ్యాడన్నారు. మానవ జీవనానికి శాంతి చేకూరాలంటే వినోదంపై దృష్టి సారించాలన్నారు. వినోదం అంటే బాహ్య ప్రపంచంలో ఉన్న అర్థం కాదని, వినోదం అంటే విలాస విద్య (హాబీ) అని తెలియజేశారు. కృష్ణుడు రథసారథ్యం, అబ్దుల్ కలాం వీణవాయించడం, తాను ప్రవచనాలు చెప్పడం విలాస విద్యలేనన్నారు. విలాస విద్య ద్వారా మంచి జీవన విధానం అలవాటు అవుతుందని, అదే జీవితంలో గుర్తింపునిస్తుందన్నారు. ఇంత గొప్ప విశ్వవిద్యాలయంలో నిలబెట్టింది తన విలాస విద్య అయిన ప్రవచనాలేనన్నారు. ఎంత గొప్ప స్థితికి చేరుకున్నా దేశభక్తిని మరిచిపోకూడదన్నారు. కాలాన్ని ఎవరు సద్వినియోగం చేసుకున్నవారే గొప్పవారవుతారన్నారు. విద్య గొప్ప సంస్కృతినిస్తుందని, విలువలతో కూడిన నమ్మకం విద్య అని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చివరిగా మేనమామ లాగ ఒక సలహా ఇస్తున్నాను పిల్లలంతా పుస్తకాలను ఎక్కువ చదవండి, మహా పురుషుల జీవిత చరిత్రలు చదివి వారిని ఆదర్శవంతులుగా తీసుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నాలుగు మంచి మాటలు చెప్పడానికి ప్రయాసతో మమ్ములను ఆహ్వానించిన వీసీ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు, వారి ధర్మపత్ని ఆచార్య రమాదేవిలకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. అనంతరం వీసీ ముత్యాలనాయుడు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువుకు ఉన్న స్థానం చాలా గొప్పదని, నేటి ఆధునిక సమాజంలో విద్యా విధానాన్ని, విద్యార్థులు అనుసరించాల్సిన మార్గాలను విపులంగా వివరించిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. చివరిగా చాగంటిని వీసీ దంపతులు సన్మానించారు. కార్యక్రమంలో చాగంటి కోటేశ్వరరావు సతీమణి సుబ్రహ్మణ్యేశ్వరి, ఆచార్య రమాదేవి, యూనివర్సిటి రిజిస్ట్రార్ డాక్టర్ టి అశోక్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ టి హైమావతి, డాక్టర్ వి పెర్సిస్, డాక్టర్ కె సుబ్బారావు, డీన్స్ డాక్టర్ పి సురేష్ వర్మ, డాక్టర్ ఎ మట్టారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ డి జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

3

# ORIENTATION PROGRAMME ON QUALITY DEVELOPMENT ON INTEGRATED PERSONALITY FOR TEACHERS & STUDENTS BY YANDAMURI VEERENDRANATH

ON 27.09.2018


సాక్షి
తూర్పుగోదావరి

Dt.28.09.2018

# ముఖచిత్రం మనదైతే ఆ థ్రిల్లే వేరు

- యండమూరి వీరేంద్రనాథ్
- నన్నయ వర్సిటీలో వ్యక్తిత్వ వికాసం, ర్యాగింగ్‌పై సదస్సు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): 'ఒక మంచి పుస్తకంపై ముఖ చిత్రం మనదైతే ఆ అనుభూతే బ్రహ్మాండంగా ఉంటుందని, అలా లక్ష్యాన్ని ఎంచుకుని జీవితంలో ముందుకు సాగాలని ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. నన్నయ వర్సిటీలో వ్యక్తిత్వ వికాసం, ర్యాగింగ్‌లపై నిర్వహించిన సదస్సులో పాల్గొన్న యండమూరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు ప్రపంచమంతా ఫేస్‌బుక్‌లో కాలాన్ని వృథా చేస్తూ బతికేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్యాలను సాధించి విజేతలుగా నిలిచి ప్రముఖ పుస్తకాల్లో కవర్‌పేజీలపై తమ ఫొటోలను చూసుకునే వారు చాలా తక్కువగా ఉంటారన్నారు. మన ఫేస్‌తోనే ఒక మంచి బుక్ రావాలనే లక్ష్యాన్ని పెట్టుకుని జీవితంలో ముందుకు సాగాలని హితవు పలికారు.


సదస్సులో మాట్లాడుతున్న యండమూరి వీరేంద్రనాథ్

గోదావరి ప్రాంతంతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని, తన బాల్యం, తొలి సాహిత్యం ఈ ప్రాంతంలోనే చిగురించాయన్నారు. ఈ కారణంగానే తన ప్రతి నవలలోను గోదావరి ప్రస్తావన ఖచ్చితంగా ఉంటుందన్నారు. సాహిత్యానికి పుట్టినిల్లువంటి గోదావరి ప్రాంతంలో ఆదికవి నన్నయ పేరుతో నెలకొల్పిన ఈ వర్సిటీలో చదువుతున్న విద్యార్థులంతా ఎంతో అదృష్టవంతులన్నారు. ఐశ్వర్యం కావాలంటే అదృష్టం ఉంటే సరిపోదని, అందుకు సాధన కూడా ఉండాలన్నారు. కోరిక ప్లస్ కృషి ఈజ్ ఈక్వల్ టు గమ్యం అనే సిద్ధాంతాన్ని విద్యార్థులకు వివరించారు.

### ర్యాగింగ్ హీరోయిజం కాదు

ర్యాగింగ్ అంటే హీరోయిజం అన్నట్టుగా చాలామంది భావిస్తున్నారని, కాని అది ఎందుకూ పనికిరాని వారు చేసే పనిగా గ్రహించాలని జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ రెడ్డి గంగాధరరావు అన్నారు. సినిమాల్లో పాత్రలు, సన్నివేశాలు ఎవరినీ ఉద్దేశించి కాదు కాబట్టి వాటికి చట్టాలు వర్తించవని, అదే నిజ జీవితంలో అయితే చట్టాలు, శిక్షలు ఉంటాయన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడి విలువైన జీవితాన్ని, చదువును పాడుచేసుకోవద్దని హితవు పలికారు. ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలునాయుడు మాట్లాడుతూ నన్నయ విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉంటారని, ప్రశాంతత, క్రమశిక్షణతోనే వ్యవహరిస్తారన్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ చాలా అవసరమన్నారు. సదస్సులో పాల్గొన్న ఇద్దరు ముఖ్య అతిథులను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


---

ఆంధ్రప్రభ

EAST GODAVARI

Dt.28.09.2018

# మన ఫేస్‌తో ఒక బుక్ రావాలి : యండమూరి



**రాజానగరం,ప్రభన్యూస్** : నేడు ప్రపంచమంతా ఫేస్ బుక్ లో కాలాన్ని వదా చేస్తూ బ్రతికేస్తున్నారని అది మంచి జీవన విధానం కాదని, విజయాలు సాధించి మన ఫేస్ తోనే ఒక బుక్ రావాలని అది ఉన్నతమైన జీవితానికి నిదర్శనమవుతుందని అటువంటి లక్ష్యాలను విద్యార్థులు కలిగి ఉండాలని ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. గురువారం విశ్వవిద్యాలయంలో వ్యక్తిత్వ వికాసం, యాంటీ ర్యాగింగ్ లపై రెండు సదస్సులను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధులుగా ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్రనాథ్, తూర్పుగోదావరి జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్.ఫోర్స్.మెంట్ ఎస్.పి రెడ్డిగంగాధరరావు, ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆత్మవిశ్వాసాన్ని నిపేందుకు వ్యక్తిత్వ వికాసంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడారు. కోట్లాది మంది ఫేస్ బుక్ అకౌంట్ లను కలిగి ఉన్నారని అనుకున్న లక్ష్యాలను సాధించి విజేతలుగా నిలిచి ప్రముఖ పుస్తకాల్లో కవర్ పేజ్ ఫోటోలలో కనిపించే వారు కొందరే ఉంటారని మన ఫేస్ తోనే ఒక మంచి బుక్ రావాలనే లక్ష్యం పెట్టుకొని జీవితంలో ముందుకు సాగాలని తెలియజేసారు. గోదావరి ప్రాంతంతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని తన బాల్యం, తొలి సాహిత్యం గోదావరి ప్రాంతం నుండే ప్రారంభం అయ్యాయని, తన ప్రతీ నవలలోను గోదావరి ప్రస్థానం తప్పక ఉంటుందని చెప్పారు. సాహిత్యానికి పుట్టినిల్లులాంటి గోదావరి ప్రాంతంలో ఆదికవి నన్నయ పేరుతో స్థాపించబడిన విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులంతా ఎంతో అధ ష్టవంతులను తెలిపారు.తూర్పుగోదావరి జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీ రెడ్డి గంగాధరరావు యాంటిర్యాగింగ్ పై మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది హీరోయిజంగా చాల మంది బావిసుంటారని అది పనికి వారుచేసేపని అని అభివర్ణించారు.సినిమాల్లో పాత్రలు,సన్నివేశాలు ఎవరిని ఉద్దేశించి నవి కాదు కాబట్టి చట్టాలు వాటికి వర్తించవని అదే సమాజంలో రియల్ గా ప్రవర్తిస్తే వచ్చే అనార్ధాలు వాటికి సంబంధించిన చట్టాలు,శిక్షలు మొదలైన అంశాలను పదజాలం,హింసించడం,హేళనచేయడం వంటి ర్యాగింగ్ సంబంధిత అంశాలు ప్రస్తావిస్తూ వాటిని ప్రయోగించిన వారికి వేసే శిక్షలను తెలియజేసారు.ర్యాగింగ్ చేసే వారితో పాటు పక్కన ఉన్న వారికి కూడ అదే శిక్ష వర్తిస్తుందన్నారు.ఇటువంటి ర్యాగింగ్ సమస్యల్లో చిక్కుకొని జీవితాలను,చదువులను పాడుచేసుకోవద్దని హితవు పలికారు. చట్టాలు చాల కఠినంగా ఉన్నాయని అవి విద్యార్థుల ఊహకు అందవని కాబట్టి ర్యాగింగ్ ని కూడ ఊహల్లోకి రానివ్వద్దని హెచ్చరించారు.

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296
E.G.Dt., A.P., India

ఆంధ్రభూమి



తూర్పు గోదావరి

Dt.28.09.2018

# మన ఫేస్‌తో ఒక బుక్ రావాలి

**వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి**

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 27: నేడు ప్రపంచమంతా ఫేస్ బుక్‌లో కాలాన్ని వృధా చేస్తూ బతికేస్తున్నారని, అది మంచి జీవన విధానం కాదని, విజయాలు సాధించి మన ఫేస్‌తోనే ఒక బుక్ రావాలని అది ఉన్నతమైన జీవితానికి నిదర్శనమవుతుందని, అటువంటి లక్ష్యాలను విద్యార్థులు కలిగి వుండాలని ప్రముఖ రచయత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్ర నాథ్ అన్నారు. గురువారం విశ్వవిద్యాలయంలో వ్యక్తిత్వ వికాసం, యాంటీ ర్యాగింగ్‌లపై రెండు సదస్సులను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్రనాథ్, తూర్పు గోదావరి జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ రెడ్డి గంగాధరరావు, వీసీ ముత్యాలనాయుడు హాజరయ్యారు. యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ కోట్లాది మంది ఫేస్‌బుక్ అకౌంట్‌లను కలిగి ఉన్నారని, అనుకున్న లక్ష్యాలను సాధించి విజేతలుగా నిలిచి ప్రముఖ పుస్తకాల్లో కవర్ పేజ్ ఫొటోల్లో కనిపించే వారు కొందరే ఉంటారని, మన ఫేస్‌తోనే ఒక మంచి బుక్ రావాలనే లక్ష్యం పెట్టుకుని జీవితంలో ముందుకు సాగాలన్నారు. తన తొలి



యండమూరిని సన్మానిస్తున్న దృశ్యం

సాహిత్యం గోదావరి ప్రాంతం నుంచే ప్రారంభమైందన్నారు. తన ప్రతి నవల్లోనూ గోదావరి ప్రస్థానం తప్పక ఉంటుందన్నారు. సాహిత్యానికి పుట్టినిల్లు లాంటి గోదావరి ప్రాంతంలో ఆదికవి నన్నయ పేరుతో స్థాపించబడిన విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులంతా ఎంతో అదృష్టవంతులని అన్నారు. సాధారణంగా మన ప్రాంతాల వారికి జ్ఞానం ఎక్కువ వుండి ధైర్యం తక్కువ ఉంటుందని, ధైర్యాన్ని కూడా పెంచుకోగలిగితే ఇంటర్వ్యూల్లో విజయం వరిస్తుందని, ఉద్యోగావకాశాలు మెండుగా వస్తాయన్నారు. ప్రతీ మనిషిలో మరో మనిషి వుంటాడని, వాడిని నిద్రలేపాలని ఐశ్వర్యారాయి కావాలంటే అదృష్టం ఉంటే సరిపోతుంది, మదర్‌థెరిస్సా కావాలంటే మనసు ఉండాలని, అటువంటి మనసు విద్యార్థులంతా కలిగి వుండాలని చెప్పారు. కోరిక ప్లస్ కృషి ఈజ్ ఈక్వల్‌టు గమ్యం అనే సిద్ధాంతాన్ని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉదాహరణ రూపంలో వివరించారు. అనంతరం యాంటి ర్యాగింగ్‌పై జిల్లా విజిలెన్స్ ఎస్పీ రెడ్డి గంగాధరరావు మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది చాలా మంది హీరోయిజంగా భావిస్తుంటారని, అది పనికిరాని వారు చేసే పని అని అభివర్ణించారు. ర్యాగింగ్ చేసేవారితో పాటు పక్కన వున్నవారికి శిక్ష వర్తిస్తుందన్నారు. వీసీ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌ను పెంచడం కంటే విజ్ఞానాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి అశోక్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె శ్రీరమేష్, డాక్టర్ వి పెర్సిస్, డాక్టర్ టి హైమావతి, డాక్టర్ కె సుబ్బారావు, డీన్స్ ఆచార్య ఎస్ టేకి, డాక్టర్ ఎ మట్టారెడ్డి, డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ పి విజయనిర్మల, డైరెక్టర్ ఆఫ్ ఆడ్మిషన్స్ డాక్టర్ డి జ్యోతిర్మయి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ ఎస్ ఉదయ్ భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు.

T. [signature]
Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

ఆంధ్రజ్యోతి EAST GODAVARI Dt.28.09.2018

# మన ఫేస్‌తో బుక్ రావాలి

» ప్రముఖ రచయిత యండమూరి

» నన్నయలో వ్యక్తిత్వ వికాసం, యాంటీ ర్యాగింగ్‌లపై అవగాహన

దివాన్‌చెరువు, సెప్టెంబరు 27: విజయాలు సాధించిన మన ఫేస్‌తో ఒక బుక్ రావాలని, అది ఉన్నతమైన జీవన విధానానికి నిదర్శనమవుతుందని ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. అటువంటి లక్ష్యాలను విద్యార్థులు కలిగి ఉండాలని చెప్పారు. నన్నయ విశ్వవిద్యాలయంలో వ్యక్తిత్వ వికాసం, యాంటీ ర్యాగింగ్‌లపై గురువారం అవగాహన సదస్సులు జరిగాయి. వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి, జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ రెడ్డి గంగాధరరావు, ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కోట్లాది మంది ఫేస్‌బుక్ అకౌంట్‌లను కలిగి ఉన్నారని, అనుకున్న లక్ష్యాలను సాధించి విజేతలుగా నిలిచి ప్రముఖ పుస్తకాల్లో కవర్‌పేజీ ఫొటోల్లో కనిపించే వారు కొందరే ఉంటారన్నారు. మన ఫేస్‌తోనే ఒక మంచి బుక్ రావాలని లక్ష్యం పెట్టుకుని జీవితంలో ముందుకు సాగాలని కోరారు. గోదావరి ప్రాంతంతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని వివరించారు. సాధారణంగా మన ప్రాంతాలవారికి జ్ఞానం ఎక్కువ ఉండి ధైర్యం తక్కువ ఉంటుందని చెప్పారు. ధైర్యాన్ని కూడా పెంచుకోగలిగితే ఇంటర్వ్యూల్లో విజయం వరిస్తుందని ఉద్యోగ అవకాశాలు మెండుగా వస్తాయన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని అప్పుడే ఉన్నతస్థానాలకు చేరుకుంటారని చెప్పారు. కోరిక+కృషి=గమ్యం అనే సిద్ధాంతాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న యండమూరి వీరేంద్రనాథ్

## ర్యాగింగ్ పనికిరాని వారు చేసేపని..

ర్యాగింగ్ హీరోయిజంగా చాలామంది భావిస్తుంటారని, అది పనికిరాని వారు చేసే పని అని జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ రెడ్డి గంగాధరరావు అన్నారు. యాంటీ ర్యాగింగ్‌పై మాట్లాడుతూ సినిమాల్లో పాత్రలు, సన్నివేశాలు ఎవరినీ ఉద్దేశించినవి కావని, అందువల్ల చట్టాలు వాటికి వర్తించవనిఅన్నారు. అదే సమాజంలో వాస్తవంగా ప్రవర్తిస్తే వచ్చే అనర్థాలు వాటికి సంబంధించిన శిక్షలు మొదలైన అంశాలు వివరించారు. ర్యాగింగ్ సంబంధిత అంశాలను ప్రస్తావిస్తూ ర్యాగింగ్ చేసే వారితోపాటు పక్కన ఉన్న వారికి కూడా అదే శిక్ష వర్తిస్తుందన్నారు. చట్టాలు కఠినంగా ఉంటాయని, అందువల్ల ఊహల్లోకి కూడా ర్యాగింగ్‌ని రానివ్వద్దని చెప్పారు. నన్నయ వీసీ ముత్యాలనాయుడు మాట్లాడుతూ పర్సనాలిటీ+డెవలప్‌మెంట్ = పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అని విద్యార్థులకు చాలా అవసరమన్నారు. ఈ సందర్భంగా యండమూరిని ఎస్పీ గంగాధరరావులను వీసీ సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, ప్రిన్సిపాల్స్ కె.శ్రీరమేష్, కె.సుబ్బారావు, వి.పెర్సిస్, టి.హైమావతి, డీన్‌లు ఎస్.టేకి, మట్టారెడ్డి, శ్రీనివాసరావు, ఉదయ్‌భాస్కర్, విజయనిర్మల, డీవోఏ డి.జ్యోతిర్మయి పాల్గొన్నారు.



విభిన్నంగా ఆలోచించండి..
విజయాలు సాధించండి:
యండమూరి
-11లో

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

ఈనాడు EAST GODAVARI Dt.28.09.2018

# విభిన్నంగా ఆలోచించండి.. విజయాలు సాధించండి

యండమూరి వీరేంద్రనాథ్




విద్యార్థులను సత్కరిస్తున్న వీసీ, యండమూరి

రాజానగరం, న్యూస్‌టుడే: విభిన్నంగా ఆలోచించడం ద్వారా విజయాలను సాధించాలని, మనసు వెళ్లిన ప్రతిచోటకు మనం వెళ్లకూడదని, మనసును అదుపులో ఉంచుకుంటూ లక్ష్యం వైపు దూసుకుపోవాలని ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాసంపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గురువారం యండమూరి వీరేంద్రనాథ్ యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు జ్ఞానమెక్కువేగాని ధైర్యం తక్కువన్నారు. వారు తమలో ధైర్యాన్ని నింపుకోగలిగితే విజయాలు వాటంతటవే వరిస్తాయన్నారు. నేడు అంతా ఫేస్‌బుక్‌లో కాలాన్ని వృథా చేస్తూ బతికేస్తున్నారని అది మంచి జీవన విధానం కాదన్నారు. విజయాలు సాధించి మన ఫేస్‌బుక్‌తోనే ఒక బుక్ రావాలని అది ఉన్నతమైన జీవితానికి నిదర్శనమవుతుందన్నారు. అటువంటి లక్ష్యాలను విద్యార్థులు కలిగి ఉండాలన్నారు. కోట్లాది మంది ఫేస్‌బుక్ ఖాతాలను కలిగి ఉన్నారని వారిలో అనుకున్న లక్ష్యాలను సాధించి విజేతలుగా నిలిచి ప్రముఖ పుస్తకాల్లో కవర్‌పేజీ ఫొటోలలో కనిపించే వారు కొందరే ఉంటారని చెప్పారు. మన ఫేస్‌తోనే ఒక మంచి బుక్ రావాలనే లక్ష్యం పెట్టుకుని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. గోదావరి ప్రాంతంతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని తన బాల్యం, తొలి సాహిత్యానికి పుట్టినిల్లు గోదావరి ప్రాంతమేనన్నారు, తన ప్రతి నవలలోను గోదావరి ప్రస్థానం తప్పక ఉంటుందన్నారు. గోదావరి ప్రాంతంలో ఆదికవి నన్నయ పేరుతో స్థాపించిన విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులంతా ఎంతో అదృష్టవంతులని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు చదువులో కొంచెం కృషి చేస్తే జీవితం అద్భుతంగా ఉంటుందని పేర్కొన్నారు. కోరిక + కృషి = గమ్యం అనే సిద్ధాంతాన్ని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సోదాహరణంగా వివరించారు. విద్యార్థులను మధ్య మధ్యలో ప్రశ్నలు అడుగుతూ ముఖాముఖి మెలకువలను వివరిస్తూ, బహుమతులను అందజేశారు. అటు విద్యార్థులకు, ఇటు ఫ్యాకల్టీకి నవ్వుతూనే చురకలు అంటిస్తూ, కర్తవ్య పరాయణులుగా ఉండాలన్నారు. అధ్యాపక సిబ్బంది ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఉండి విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ రెడ్డి గంగాధరరావు మాట్లాడుతూ విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ చాలా ముఖ్యమని పర్సనాలిటీ + క్వాలిటీ = పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అని అన్నారు. మనకు కావల్సినవి అన్ని క్వాలిటీగా ఉండాలని అనుకున్నప్పుడు మనం క్వాలిటీగా ఉండాలని అప్పుడే ఏదైనా సాధ్యపడుతుందని తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలునాయుడు మాట్లాడుతూ యండమూరి ఉపన్యాసంలోని అంశాలపై విద్యార్థులు దృష్టి సారించి విజయాలను అందుకోవాలన్నారు. చివరగా యండమూరిని దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.టి.అశోక్, ప్రిన్సిపల్స్ డా.కె.శ్రీరమేష్, డా.వి.పెర్సిస్, డా.టి.హైమావతి, డా.కె.సుబ్బారావు, డీన్స్ ఆచార్య ఎస్.టేకి, డా.ఎ.మట్టారెడ్డి, డా.వై.శ్రీనివాసరావు, డా.పి.విజయనిర్మల, డైరక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా.డి.జ్యోతిర్మయి, స్టూడెంట్ అఫైర్స్ అసిస్టెంట్ డీన్ డా.ఎన్.ఉదయ్ భాస్కర్, అధ్యాపకులు విద్యార్థులు హాజరయ్యారు.



హాజరైన విద్యార్థులు

(4)

# ORIENTATION PROGRAMME ON PERSONALITY DEVELOPMENT – QUALITY ASPECTS BY IAS

# BALA LATHA

# ON 27.11.2018

ఈనాడు
తూర్పుగోదావరి

27.11.2018

# సమాజ సేవచేయాలనే సివిల్స్ వైపు



సమావేశంలో మాట్లాడుతున్న బాలలత


రాజానగరం, న్యూస్‌టుడే: సమాజానికి సేవచేయాలనే ఆసక్తితో యువత సివిల్స్ వైపు దృష్టి సారిస్తున్నారని ఈ స్ఫూర్తి దేశాభివృద్ధికి దోహదపడుతుందని ప్రముఖ ఐఏఎస్ శిక్షకురాలు (ట్రైనర్) ఎం.బాలలత తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో వ్యక్తిత్వ వికాస సదస్సును సోమవారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎం.బాలలత, రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రచారకుడు ఎస్.కె.లెనిన్‌బాబు, ఆంధ్రప్రదేశ్ ఆస్థాన శిల్పి వడయార్ రాజ్‌కుమార్ విచ్చేశారు. ముందుగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం వంటివి చదువుకు ఆటంకం కాకూడదన్నారు. సమాజంపై మక్కువతో పనిచేస్తోన్న అనేకమంది ఐఏఎస్‌ల జీవితాలను ఉదాహరణలుగా వివరించారు. అనంతరం లెనిన్‌బాబు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్‌ను కొనియాడుతూ నూజెళ్ల శ్రీనివాస్ రచించిన గీతాన్ని ఆలపించారు. నేడు చాలామంది ఆస్తులను కూడబెట్టుకుంటున్నారు, వాటితో పాటు మొక్కలను కూడా పెంచుకోవాలన్నారు. ఉపకులపతి ఆచార్య ముత్యాలు నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగం కారణంగానే భారతదేశం ఇంత సుభిక్షంగా ఉందన్నారు. మనోధైర్యం ముందు శారీరకలోపం చిన్నబోయిందని బాలలతను అభినందించారు. లెనిన్‌బాబు తన సాహిత్యంతో సమాజంలో పర్యావరణంపై తీసుకొస్తున్న మార్పును ప్రశంసించారు. అనంతరం భారతరాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. బాలలత, లెనిన్‌బాబు, వడయార్ రాజ్‌కుమార్, ఆంధ్రా యూనివర్సిటీ అధ్యాపకులు ఆచార్య ఎ.వి.జి.డి.ప్రసాద్‌రెడ్డి, ఆచార్య లెనిన్‌కుమార్, ఆచార్య రాజును విశ్వవిద్యాలయం తరఫున సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ డా.పి.సురేష్‌వర్మ, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపల్స్ డా.కె.సుబ్బారావు, డా.టి.హైమావతి, డా.వి.పెర్సిస్, డీన్‌లు డా.ఎ.మట్టారెడ్డి, డా.వై.శ్రీనివాసరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి రాజానగరం

4 27.11.2018

# దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి

విద్యార్థులకు ఐఏఎస్ ట్రైనర్ బాలలత పిలుపు.. నన్నయలో వ్యక్తిత్వ వికాస సదస్సు



నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగిన వ్యక్తిత్వ వికాస సదస్సులో మాట్లాడుతున్న బాలలత

**దివాన్‌చెరువు, నవంబరు 26:** సమాజానికి సేవ చేయాలనే ధృడ సంకల్పంతో విద్యార్థులు ముందుకు సాగాలని ప్రముఖ ఐఏఎస్ ట్రైనర్ ఎం.బాల లత అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో వ్యక్తిత్వ వికాస సదస్సు సోమవారం జరిగింది. ఈ సదస్సులో బాలలత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చదువు కేవలం ఉద్యోగం కోసమో, సమాజంలో హోదా కోసమో కాకూడదని సమాజానికి సేవ చేయడానికి పనికొస్తుందని అన్నారు. ప్రపంచంలో చదువుకు ఏదీ అడ్డంకి కాదని అన్నారు. చదువు కోవాలనే ధృడ సంకల్పం ముందు సమస్యలు ఏమీ నిలువవని చెప్పారు. ప్రతి ఒక్కరికీ గొప్ప ఆలోచనలు ఉంటాయని, సాధన చేసినప్పుడే అవి వశమవుతాయని చెప్పారు. సమాజంపై ఆసక్తితో సమాజానికి సేవ చేయాలనే ధృడ సంకల్పంతో నేటి యువత సివిల్స్‌కి వస్తున్నారన్నారు. ఇటువంటి స్ఫూర్తి దేశాభివద్ధికి ఎంతో అవసరమని బాలలత తెలిపారు. తన వద్ద శిక్షణ పొంది సమాజంపై మక్కువతో పని చేస్తున్న అనేకమంది ఐఏఎస్‌ల జీవితాలను ఉదాహరణగా వివరించారు. మరో ముఖ్య అతిధి ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ అంబాసిడర్ ఎస్‌కే లెనిన్‌బాబు మాట్లాడుతూ ఏ దేశంలో లేని విధంగా భారతదేశానికి చక్కని రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్‌ను కొనియాడుతూ నూజిళ్ల శ్రీనివాస్ రచించిన గీతాన్ని ఆలపించారు. నేటి కాలంలో ఆస్తులు, అంతస్తులు పెంచుకుంటున్నట్లే మొక్కలను కూడా పెంచాలన్నారు. వీసీ ముత్యాలనాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి ప్రసాదించిన రాజ్యాంగం కారణంగానే దేశం సుభిక్షంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బాలలత, లెనిన్‌బాబు, శిల్పి వడయార్ రాజకుమార్, ఆంధ్ర యూనివర్శిటీ ఆచార్యులు ప్రసాదరెడ్డి, అనిల్‌కుమార్, రాజును సన్మానించారు. కార్యక్రమంలో రెక్టార్ పి.సురేష్‌వర్మ, రిజిస్ట్రార్ ఎస్.టేకి, ప్రిన్సిపల్స్ హైమావతి, పి.పెర్సిస్, కె.సుబ్బారావు, డీన్‌లు మట్టారెడ్డి, వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలుత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

HANSINDIA 27.11.2018

# Students told to choose civil services as career

OUR BUREAU

**Rajamahendravaram:** Noted IAS trainer M Bala Latha has said that many students were showing interest to join civil services to serve the people with a commitment. Addressing the students at seminar conducted on personality development at NTR Convention Centre of

Adikavi Nannaya University (AKNU) here on Monday, she said sky was the limit for education and there were no barriers in this regard. Commitment, dedication, punctuality and discipline were the stepping stones for success in any field, she added. Poverty, health and financial problems could stop to achieve their set goals, she added. She advised the students to fix their goal and put their endeavour to achieve it. Later, she briefed the students how to prepare for Civils examinations and asked the students to try to come out in civils with flying colours. AP Cultural department brand ambassador SK Lenin Babu said the country never forget the services rendered by Dr B R Ambedkar to the nation.

Nannaya University VC Prof Murru Mutyala Naidu was present.

Registrar
Adikavi Nannaya Univers
RAJAMAHENDRAVARAM-533 29
E.G.Dt., A.P., India

సాక్షి 24|7
తూర్పుగోదావరి
27.11.2018

# సివిల్స్‌పై యువత ఆసక్తి.. దేశానికి మేలు



సమావేశంలో మాట్లాడుతున్న బాల లత

Registrar
Adikavi Nannaya University
RAJAMAHENDRAVARAM-533 296.
E.G.Dt., A.P., India

## సివిల్స్ ట్రైనర్ బాల లత

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): నేటి యువత సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశంతోనే సివిల్స్ వైపు వస్తున్నారని, ఈ పరిణామం దేశాభివృద్ధికి ఎంతో మేలు చేస్తుందని ఐఏఎస్ ట్రైనర్ ఎం. బాల లత అన్నారు. నన్నయ్య యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సులో పాల్గొన్న ఆమె విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం చదువుకు ఆటంకం కాకూడదన్నారు. చదువుకోవాలనే దృఢ సంకల్పం ఉంటే ఎన్ని సమస్యలైనా నిలబడవన్నారు. గొప్ప ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావాలంటే సరైన సాధన కావాలన్నారు. తన వద్ద శిక్షణ పొంది సమాజంపై మక్కువతో పనిచేస్తున్న అనేకమంది ఐఏఎస్‌ల జీవితాలను ఉదాహరణగా వివరించారు. సివిల్స్ కోచింగ్‌కి రూపొందించుకునే ప్రణాళికలను విద్యార్థులకు వివరించారు. ఏపీ సాంస్కృతిక శాఖ అంబాసిడార్ ఎస్‌కే లెనిన్‌బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణాలు విడిచిన మహనీయులకు కృతజ్ఞతలు తెలిపారు. చక్కటి రాజ్యాంగాన్ని దేశానికి అందించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కొనియాడుతూ రాసిన గీతాన్ని నూజిళ్ల శ్రీనివాస్ ఆలపించారు. ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలునాయుడు మాట్లాడుతూ మనోధైర్యం ముందు శరీరక లోపం చిన్నబోయిందని బాల లతను అభినందించారు. ముఖ్యఅతిథులతోపాటు ఏపీ ఆస్థాన శిల్పి వడయార్ రాజ్‌కుమార్, ఏయూ ఆచార్య ఏవీజీడీ ప్రసాద్‌రెడ్డి, ఆచార్య లెనిన్‌కుమార్, ఆచార్య రాజులను ఈ సందర్భంగా సత్కరించారు.